# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 29 ఏప్రిల్ 2025 పేజీలు 9


## ప్రజల సమస్యల పరిష్కారం కోసం
# ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల వేదిక



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు మందిరంలో పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక సోమవారం జరిగింది. పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమరనాథ్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ కె.మోహన్‌కుమార్, ఆర్డీఓ భవానిలు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. గత వారం ఇక్కడి ఆర్డీఓ కార్యాలయంలో ఇదే కార్యక్రమం జరగగా 428 అర్జీలు అందిన విషయం తెలిసిందే ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులకు అందించి త్వరగా సమస్యలు పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం జరిగిన కార్యక్రమానికి సైతం అర్జీదారులు నుంచి మంచి స్పందన కనిపించింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్, పలమనేరు ఆర్డీఓ భవానీ,

మిగతా 2లో

## కుప్పం మున్సిపల్ చైర్మన్ పీఠం

చంద్రబాబు నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్

# టీడీపీ కైవసం




**కుప్పం మున్సిపాలిటీలో టీడీపీకి ఘన విజయం**

**చివరి క్షణంలో నలుగురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీకి మద్దతు**

**15 ఓట్లతో చైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి సెల్వరాజు చైర్మన్‌గా ఎన్నిక**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి కీలక విజయం దక్కింది. కుప్పం మున్సిపాలిటీ చైర్మన్ స్థానాన్ని టీడీపీ అనూహ్యంగా కైవసం చేసుకుంది. ఎన్నిక ప్రక్రియ చివరి నిమిషంలో చోటు చేసుకున్న నాటకీయ పరిణామాల

మిగతా 8లో

## రూ.2.5 కోట్ల విలువగల ఎర్రచందనం స్వాధీనం

**ఏడుగురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్**

**ఒక లారీ, మరో కారును స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి అటవీ ప్రాంతంలో 72 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక లారీ, ఒక కారును స్వాధీనం చేసుకుని, ఏడుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బరాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ సి.వినోద్ కుమార్ టీమ్ ఆదివారం శ్రీకాళహస్తి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు తనిఖీ చేసి కాటూరు ఫారెస్ట్ బీటు పరిధిలో పంగూరు మెయిన్ రోడ్డు దొమ్మరపాళెం వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. సోమవారం ఉదయం ఒక కారు, దాని వెనుక ఒక లారీ కొద్దీ దూరంలో ఆపి, అందులోని వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేశారు. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని

మిగతా 2లో



## కారియర్ కంటైనర్ కిందకు దూసుకెళ్లిన కారు... ఐదుగురు మృతి

**ఇద్దరికీ తీవ్ర గాయాలు**

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పి హర్షవర్ధన్ రాజు**



**పాకాల, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం నేంద్రకుంట సమీపంలోని కోనప్పరెడ్డిపల్లి వద్ద పూతల పట్టు నాయుడుపేట జాతీయరహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తిరుపతి నుంచి వెళుతున్న కారు ముందు వెళుతున్న పాల ట్యాంకర్‌ను ఢీకొన్న సంఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిలో కూడా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పాకాల పోలీసులు

మిగతా 2లో

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు : ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఆదేశించారు. సోమవారం నగరంలోని ఏఆర్ పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా



ఎస్పీని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని ఎస్పీ అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల వేదిక

(మొదటిపేజీ తరువాయి)

జెడ్పీ సీఈఓ రవి కుమార్ నాయుడు, పిఆర్ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, డ్వామా పిడి రవికుమార్, డిపిఓ సుధాకర్ రావు, డిఆర్డిఏ,ఐసిడిఎస్ పిడిలు శ్రీదేవి,వెంకటేశ్వరి,ఏపీ ఎస్పిడిసిఎల్ ఎస్ఈ ఇస్మాయిల్,ఏడి సర్వే జయరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నరేంద్ర కుమార్, డి ఎల్ డి ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్,కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ ల పర్య వేక్షకులు,రెవెన్యూ డివిజన్ పరిధి లోని తహసీల్దార్లు, ఎం పి డి ఓలు, ఇతర డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రూ.2.5 కోట్ల విలువగల ఎర్రచందనం స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి)

చేరుకుని చుట్టుముట్టారు. లారీని పరిశీలించగా అందులో 72 ఎర్రచందనం దుంగలు కమీపించాయి. వాటి విలువ సుమారు రూ.2.5కోట్లు ఉంటుందని అంచనా వేశారు. వాహనాల్లో ఉన్న వారిని అరెస్ట్ చేయగా వారిలో నలుగురు తిరుపతి జిల్లాకు చెందిన వారు గాను, మరో ముగ్గురిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారిని ఎర్ర చందనం దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. డీఎస్పీలు వీ. శ్రీనివాసులురెడ్డి, షరీఫ్‌లు విచారించగా సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## న్యాయమూర్తికి ఘనంగా వీడ్కోలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తిగా పనిచేసి బదిలీపై వెళుతున్న పి.లోకనాధంకి ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం సాయంత్రం గూడూరు బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 7వ అదనపు జిల్లా జడ్జి కె వెంకట నాగ పవన్ సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శంకరయ్య, గూడూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉమాశంకర్, హరిప్రసాద్, వెంకట కృష్ణయ్య, ఎం.శ్రీనివాసులు కమిటి సభ్యులు, న్యాయ వాదులు పి.సాయికుమార్ రెడ్డి, కొత్తపల్లి వసంత కుమార్, ఎస్ చంద్రమోహన్ రెడ్డి, పీ గోపాల్ రెడ్డి, అంబటి కోటేశ్వర రావు, పిపి సుహాసిని, వనం ప్రసాద్, తీగల చంద్రశేఖర్, కలవలపూడి నవకోటి, సాయి, అనిల్, పి సుమన్, ఈ. మధు,యూసఫ్, నాగుర్, వహీదా, ప్రతాప్ కుమార్, ఏడుకొండలు, ఇ సుమన్, విజయ రామరాజు పాల్గొన్నారు.




## విభిన్న ప్రతిభావంతులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలి

### జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

విభిన్న ప్రతిభావంతులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి తెలిపారు. చిత్తూరు జిల్లాలోని బధిరులైన విభిన్న ప్రతిభా వంతులకు వారికీ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి స్మార్ట్ ఫోన్‌లను అందజేశారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో మేనేజింగ్ డైరెక్టర్, ఏపిడిఏఎస్సిఏసి, విజయవాడ వారు పంపిణి రూ.4,50,000తో 30టచ్ ఫోన్లను, ఒక టచ్ ఫోన్ రూ.15,000లు జాయింట్ కలెక్టర్ వారి చేతుల మీదుగా అందజేశా రు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్,విభిన్న ప్రతిభా వంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడిఏ వై.శ్రీనివాసులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మధుసూదన్ రావు

**కోట, మేజర్‌న్యూస్:** కోట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నెల్లిపూడి మధుసూదన్ రావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు అతికాయల మోహన్, జనరల్ సెక్రటరీ పీవిరమణ, కోశాధికారి ఆర్.కాటయ్య ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన కోట బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదుల సంఘము ఎన్నికల నిర్వహించారు. రెండు ప్యానెళ్లు ఎన్నికల్లో పోటీపడ్డాయి. 22మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. న్యాయవాదులు ఇరు వర్గాల ప్యానెల్ అభ్యర్థులను గెలిపించుకుందేందుకు హెూరాహెూరిగా ప్రచారం నిర్వహించారు. సాధారణ ఎన్నికల తరహాలో నువ్వా నేనా అన్నట్లు అభ్యర్థుల మధ్య పోరు సాగింది. నెల్లిపూడి మధుసూదన్ రావుకి 13, మహేష్ రెడ్డికి 9ఓట్లు వచ్చాయి.నెల్లిపూడి మధుసూదన్ రావు విజయంతో బార్ అసోసియేషన్లో సంబరాలు చేసుకున్నారు.



## వాకాడులో మళ్లీ మరో ఇంట్లో చోరీ

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు అశోక్ స్తూపం సెంటర్లో ఓ కూల్ షాపుల్లో చోరీకి పాల్పడిన పక్క రోజే వాకాడు గ్రామంలో మరో ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. గత రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వాకాడు గ్రామంలోని రజిక వీధిలో కాపురం ఉంటున్న దువ్వూరు నరసమ్మ అను ఆమె ఇంటి మెయిన్ డోర్ తాళాలు పగలగొట్టి లోపల ఉన్న బీరువాను పగలగొట్టి అందులోనుండి 60 వేల రూపాయలు డబ్బులు, రెండు సవర్ల బంగారు వస్తువులు, 250 గ్రాముల వెండి వస్తువులు దొంగిలించుకుపోయారు. దొంగతనం జరిగిన సమయం లో ఆమె తన తమ్ముడు ఇంటికి శ్రీకాళహస్తికి వెళ్లినది. సదరు నరసింహ యొక్క రిపోర్టు మేరకు వాకాడు పోలీస్ స్టేషన్లో దొంగ తనం కేసు నమోదు అయినది.ప్రస్తుతం వేసవికాలం అయినందున అందరూ కూడా ఆరుబయట పడుకుంటూ ఉంటారు అందువల్ల విలువైన వస్తువులు ఇంట్లో ఉండిన యెడల అప్రమత్తంగా ఉండవలెనని పోలీసులు హెచ్చరిస్తున్నారు. విలువైన వస్తువులు గాని



లేదా అధిక మొత్తంలో నగదుగాని ఇంట్లో దాచి బంధువులు ఇళ్ళకు ఇతర ప్రదేశాలకు వెళ్ళ వద్దు అంటున్నారు. అలాగే దేవాలయాల్లో కూడా విలువైన వస్తువులు పెట్టవద్దు అదేవిధంగా దేవాలయాల్లో వద్ద హుండీలో అమౌంట్ కూడా వీలైతే ఎప్పటి కప్పుడు తీసుకుని వేరే చోట దాచుకోవడం మంచిదని పోలీసులు అభిప్రాయపడుతున్నారు.

## సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్ రావును అభినందించిన కలెక్టర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:**

సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్ రావు సోమవారం పలమనేరు మున్సిపాలిటీలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా మధుమోహన్ రావు నేషనల్ హ్యూమన్ రైట్స్అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ జనరల్ సెక్రెటరీ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను శాలువా కప్పి సత్కరించారు. కలెక్టర్ మధుమోహన్ రావు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇదేవిధంగా కంటిన్యూ చేయాలని సూచించారు.



## కొరియర్ కంటైనర్ కిందకు దూసుకెళ్లిన కారు... ఐదుగురు మృతి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. జార్ఖండ్ రాష్ట్రం రాంచీ నుంచి కొరియర్ లోడ్ కంటైనర్ లారీలో బెంగళూరుకు పోతోంది. తమిళనాడు లోని ఒకే కుటుంబానికి చెందిన భక్తులు తిరుమల దర్శనం అనంతరం కారులో తిరుగు ప్రమాణం చేస్తుండగా అత్యంత వేగంగా ముందు వెళ్తున్న కంటైనర్ ని వెనుక నుంచి ఢీ కొట్టింది.కారు ఢీ కొన్న శబ్దం విని కొరియర్ లోడ్ తీసుకుపోతున్న కంటైనర్ ను డ్రైవర్ 70 మీటర్ల దూరంలో రోడ్డు పక్కన ఆపాడు.కారు వేరే వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయి కంటైనర్‌ని ఢీ కొట్టింది. ఢీ కొట్టిన వేగానికి కారు కంటైనర్ కింద దూరిపోయింది. సంఘటన స్థలంలోనే తమిళనాడుకు చెందిన ఐదుగురు భక్తులు మృతి చెందారు.ఒక చిన్నారి, ఒక పురుషుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. అందులో చిన్నారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికులు సహాయక చర్యలలో పాల్గొన్నారు. మృతులు, క్షతగాత్రులు ఏడుగురు ఒకే కుటుంబానికి చెందిన కావడం గమనార్హం. మృతి చెందిన వారిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు స్త్రీలు, ఒక బాలుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న పాకాల పోలీసు సంఘటన స్థలానికి వెళ్లి, పరిశీలించి సహాయ చర్యలు చేపట్టారు. సంఘటన స్థలంలోనే



మృతి చెందిన ఐదుగురులో ఇద్దరిని పోలీసులు గుర్తించారు. కృష్ణగిరి వద్ద హెూసురు జి.ఆర్.బి నెయ్యి కంపెనీలో పని చేస్తున్న వారి కుటుంబంగా పోలీసులు తెలిపారు. మృతి చెందిన వారిలో త్యాగరాజన్, సాధనగా గుర్తించారు. మిగిలిన ముగ్గురిని గుర్తించాల్సి ఉంది.మృతదేహాలను తిరుపతి రుయా మార్చురీకి తరలించారు. పాకాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ...

ప్రమాదం చోటు చేసుకున్న కోనపరెడ్డిపల్లికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,ఎస్పీ హర్షవర్ధన్ రాజు హుటా హుటిన చేరుకున్నారు. సహాయక చర్యలలో పాలుపంచుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును స్థానికులను, పాకాల పోలీ సులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించ డానికి చర్యలు చేపడుతు న్నట్లు చెప్పారు.

### దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలోని కోనప్ప రెడ్డి పల్లి వద్ద నాయుడుపేట జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తీరును ఆరాతీశారు. ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని రుయా ఆస్పత్రి సిబ్బందికి మంత్రి సూచించారు.మృతి చెందిన తమిళుల కుటుంబాలకు సంతాపం తెలియజేసారు. ఇలాంటి ప్రమాద ఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మృతదేహాలను వారి గ్రామాలకు తరలించడానికి చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు.



## మందస్తుగా చెల్లించండి రాయతీ పొందండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థిరాస్థి పన్నులు ముందుగా చెల్లించి ఐదు శాతం రాయతీ పొందవచ్చని పురపాలక సంఘ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరానికి ముందుగానే పన్నులు చెల్లిస్తే ప్రభుత్వం ఐదు శాతం రాయితీ ఇవ్వడం జరిగిందని తెలిపారు పాత బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ కల్పించిందని ఈ అవకాశం ఏప్రిల్ 30వ తేదీ వరకు మాత్రమే అని వెల్లడించారు. పట్టణ ప్రజలందరూ టాక్స్ బకాయిలను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. చాలామంది కొళాయి పన్నులు చెల్లించడం లేదని బకాయిలు చెల్లించని ఎడల వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆర్టీసి వద్ద ఎన్ఎంయు ఆందోళన

**గూడూరు, మేజర్‌న్యూస్:** కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ చిత్త శుద్ధితో పని చేయాలని ఎన్ఎంయు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సోమవారం ఉదయం డిపో ఎదుట 1/2019 సర్క్యులర్ విధిగా అమలు చేయాలని, అక్రమ సస్పెండ్‌లను ఆపాలని, గ్యారేజీలో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఎన్ఎంయు జిల్లా ట్రెజరర్ మోహన్ డిమాండ్ చేశారు. డిపోలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికై నిర్వహిస్తున్న మొదటి రోజు రిలే దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రవణ్, డిపో ప్రెసిడెంట్ ప్రవీణ్, సెక్రటరీ శ్రీనివాసులు, గౌస్, వెంకయ్య, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, పాలయ్య పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్‌లోని తెలుగు దేశం పార్టీకార్యాలయంలో చంద్రగిరి మండలానికి సంబంధించిన వారికి, సిఎంఆర్ఎఫ్ సహాయ నిధిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. పార్టీలకు అతీతంగా అనారోగ్య ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని అందించారు. కష్టకాలంలో మా కుటుంబాన్ని అదుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌కి, ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలను భాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లిలేని సుబ్రహ్మణ్యం నాయుడు, రమేష్ రెడ్డి, గౌస్ బాషా, తులసి రెడ్డి, ధనంజయ రెడ్డి, గ్యాస్ నాగరాజ, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయండి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో రాంభద్రాపురం కాలనీవాసులు తాసిల్దార్ జయంతికి వినతిపత్రం అందించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గుడిపాల మండలం రామభద్రాపురం గ్రామ పంచాయతీ రామభద్రాపురం హరిజన వాడకు చెందిన సుమారు 28 మంది కాలనీవాసులు నివాస స్థలం, ఇల్లులు లేక గత పది సంవత్సరాలుగా చిన్నపాటి పాక లేక ఉమ్మడిగా నివసిస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలను మంజూరు చేయాలని తహసిల్దార్ జయంతిని కోరారు. ప్రభుత్వ ఆదేశాలు అందిన వెంటనే ఈ 28 మందికి వెంటనే ఇల్లు మంజూరు చేయాలని మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు తహసిల్దార్‌ను కోరారు. ప్రజాదర్బార్ల ఫిర్యాదు మేరకు వెంటనే సమస్యను పరిష్కరిస్తామని జయంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అభివృద్ధి సుబ్రహ్మణ్యం నాయుడు, గ్రామ సర్పంచ్ హరిణి హేమాద్రి నాయుడు, మాజీ సర్పంచ్ పాలని రామాపురం కాలనీవాసుల గ్రామస్తులు పాల్గొన్నారు.



## సత్యవేడు సబ్ రిజిస్టర్ వైఖరిపై కాంగ్రెస్ ధ్వజం

### సూళ్లూరుపేట ఆర్డీఓకు వినతి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు సబ్ రిజిస్టర్ వైఖరిపై తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు చట్టాన్ని అతిక్రమించి కొన్ని భూములను ఈమె రిజిస్ట్రేషన్ చేయడం దారుణమైన చర్యగా తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బాలగురువం బాబు పేర్కొన్నారు నోటిఫికేషన్ ఉన్న భూములను ఈమె రిజిస్ట్రేషన్ చేయడం చట్టానికి తూట్లు పొడిచినట్లేనని బాబు వెల్లడించారు. తిరుపతి జిల్లాలో రెవెన్యూ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, సూళ్లూరుపేట డివిజన్లో కూడా పైసలు ఇవ్వనిదే పనులు జరగడం లేదని బాబు ధ్వజమెత్తారు. వివిధ సమస్యలపై జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సులూరుపేట ఆర్డీవో కిరణ్మయికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



## మత్స్యకారుల అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మత్స్యకారుల మధ్య అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు అధాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్ తెలిపారు. సోమవారం ఉదయం క్రికెట్ పోటీలను ప్రారంభించిన రాజేష్ రంజన్ మత్స్యకారుల మధ్య సహృద్భావ వాతావరణం కల్పించాలన్న లక్ష్యంతోనే అంతర్ జిల్లా టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సముద్రంలో వేట సమయంలో సరిహద్దుల పేరుతో ఘర్షణ వాతావరణం ఏర్పడుతుండడం తరచూ గమ నించి క్రికెట్ పోటీలు ఉపయోగ పడతాయన్నారు. అదే విధంగా వేట విరామం కావడంతో మత్స్యకారులకు మనో ఉల్లాసం కల్పించినట్లౌతుందన్నారు. చిల్లకూరు మండలం, గుమ్మళ్ళదిబ్బ పాతూరు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. ఈ క్రికెట్ పోటీలు నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు సంబంధించి మత్స్య కారుల మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ పోటీలను అధాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్ మరియు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోటా సతీష్ యాదవ్, తిరుపతి పార్లమెంట్ మత్స్య సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి మేకల వెంకయ్య, గ్రామ కాపులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఇంకా గ్రామపెద్దలు యువత అధికంగా పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ మే నెల 15 వరకు పోటీలు నిర్వహించబడును. మొదటిబహుమతి రూ. 60వేలు, రెండవ బహుమతి రూ. 40వేలు, మూడవ బహుమతి రూ. 30వేలు, నాలుగో బహుమతి రూ. 20వేలు, 5వ బహుమతి రూ. 15వేలు, ఆరో బహుమతి రూ. 10వేలు గాను నిర్ణయించారు.



## అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు... గంజాయి స్వాధీనం



**గూడూరు మేజర్‌న్యూస్:**

అక్రమంగా గంజాయి విక్రయించేందుకు తరలిస్తున్న వ్యక్తిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు గుర్తించి అరెస్టు చేశారు. ఇన్స్పెక్టర్ ఎస్‌కె కరీమా బేగం తమ సిబ్బందితో కలిసి పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్లు తనిఖీ చేస్తుండగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వినాయకుడి గుడి వద్ద అనుమానస్పదంగా సంచరిస్తున్న మోహన్ కుమార్ సెల్వం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద ఆరుకేజీలు గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నర్సీపట్నంలో కొనుగోలు చేసి తమిళనాడు రాష్ట్రంలో సేలం జిల్లా చెట్టిపట్టు గ్రామంలో విక్రయించేందుకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎ.శేషమ్మ, హెడ్ కానిస్టేబుల్ చెంచయ్య, కానిస్టేబుల్ టి నారాయణయ్య, మనోహర్, ఎం.రవి ఉన్నారు.

## అంకాలమ్మ ఆలయంలో అమావాస్య పూజలు

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** మండలం రామగిరిలో వెలసియున్న అంకాలపరమేశ్వరి ఆలయంలో ఆదివారం రాత్రి అమావాస్య పూజలు అత్యంత వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా సాయంత్రం 7 గంటలకు ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్ కు పూజారి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని ఊంజల్‌పై ఆధీష్టించి వివిధ రకాల పుష్పాలతో ఉగ్ర రూపిణిగా అలంకరించి ఊంజల్ సేవ నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటల వరకు భక్తులు అమ్మవారి భజన పాటలతో నాట్యం చేస్తూ తన్మయత్వం పొందారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం అమావాస్య రావడంతో ఆలయంలో నేడు నిర్వహించే పూజలకు భక్తులు పోటెత్తారు. రామగిరితో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి ఈ పూజలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్ల చేశారు.



## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ.. కుట్టు మిషన్‌లు పంపిణీ

### శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం శ్రీకాళహస్తి పట్టణం మహిళలకు కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డికి పురపాలక సంఘం అధికారులు. మహిళలు ఘనస్వాగతం పలికారు. జమ్మూ కాశ్మీర్ పహాల్గమ్ ఉగ్రవాదులు దాడులు ఘటనలో 26మంది భారతీయులను దారుణంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు చంపేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఇల్లు బాగుండాలంటే ఇంట్లో మహిళ ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలని చంద్రబాబు నాయుడు ఒక మంచి ఆలోచనతో టైలరింగ్ కార్యక్రమం అనేది కుట్టు మిషన్లు ఇవ్వడం అనేది మంచి ఆలోచనలు చేశారు. మన పని మనం చేసుకుని మన కాళ్ళ మీద నలుగురు కానీ నాలుగు రూపాయలు సంపాదించ గలిగితే దానికన్నా గొప్ప ఆనందం ఎక్కడ ఉండనే తల్లి కాబట్టి చంద్రబాబు నాయుడు ఆలోచన చేసినప్పుడు ఉచితంగా ప్రతి ఒక్కరికి కూడా కుట్టి మిషన్ ఇచ్చే కార్యక్ర మం చేపట్టామన్నారు. శ్రీకాళహస్తిలో ఇప్పటికే 600 కుట్టు మిషన్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు.





# అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మి హయగ్రీవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు హాజరు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం పాపానాయుడు పేట మర్రి మంద గ్రామంలో శ్రీ లక్ష్మీ హయగ్రీవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, శాస్త్రముక్తంగా నిర్వహించారు. అంత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో తొలి రోజు వేద మంత్రోచ్ఛరణలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు, వారికి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివార్ల హోమంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి శ్రీ లక్ష్మీ హయగ్రీవ విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానించడం చాలా ఆనందకరమని తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. అలాగే ఈ గుడి నిర్మాణానికి కృషిచేసిన ఆలయ నిర్వాహకులకు అభినందనలు తెలిపి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు.అదే విధంగానే గుడి అభివృద్ధికి అవసరమైన నిధులను కూడా సమకూరుస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అత్తూరు గిరిప్రసాద్ రెడ్డి, కలతూరు మురళీమోహన్ రెడ్డి, ట్రెజరర్ కలతూర్ కుమార్ రెడ్డి , గుడిమల్లం దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## నగర పాలక కార్యాలయంలో వినతుల స్వీకరణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**చిత్తూరు నగర పాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలు తెలిపిన సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. సమస్యలను పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందే వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలని, సంబంధిత నివేదికలను సకాలంలో సమర్పించాలని ఆదేశించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజినీరింగ్ – 4, రెవెన్యూ–3, పబ్లిక్ హెల్త్ –2 చొప్పున మొత్తం 9 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన భారతీయులకు కోవొత్తులు నివాళులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి జై భీమ్ ప్రజా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో పహల్గామ్ ఉగ్రవాదులు దాడిలో మరణించిన భారతీయులకు జై భీమ్ ప్రజా సంరక్షణ సమితి అధ్యక్షులు షేక్ కరీముల్లా కొవొత్తులు నివాళులు అర్పించారు . అమరులైన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం జాసుల వీధిలో జై భీమ్ ప్రజా సంరక్షణ సమితి సభ్యులతో కలిసి ముర్దాబాద్ ముర్దాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ ముర్దాబాద్ ముర్దాబాద్ టెర్రరిజం ముర్దాబాద్ హిందూ ముస్లిం జిందాబాద్ హిందూ ముస్లిం ఏక్ థ జిందాబాద్ అనే నినాదాలతో పాకిస్తాన్ జెండాను చింపుతూ, ర్యాలీ చేసి మరణించిన వారి ఆత్మ శాంతి కలగాలని కొవొత్తుల నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నదని చెప్పారు. పహల్గామ్ లో అమాయకులు అయిన హిందువుల పై కాల్పులు చేయడం అత్యంత దారుణమని చెప్పారు. భారతదేశ హిందువులు మా అన్నదమ్ములని మా హిందువుల జోలికొస్తే పాకిస్తాన్ ఉగ్రవాదులను వదలబోయేది లేదనీ ఒక్కొక్క ముస్లిం ఒక్కొక్క భారతీయ సైనికుడిలా పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టు పెడతామని హెచ్చరించారు. భారతీయులు అందరూ మా సహోదరులని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ లతీఫ్, బాబు, మస్తాన్, ఆర్టీసీ జానీ బాషా, షేక్ కరీముల్లా ఫ్రూట్ మర్చంట్ , రియాజ్ ,అన్వార్, ఎండి రఫీ, వెంకటేష్, సోము, ప్రదీ, షేక్ నసీబుల్లా, రామచంద్రపురం కరీముల్లా, రసూల్ నిజాముద్దీన్, షమీర్, ఫయాజ్ బాబు, ముస్లిం మత పెద్దలు అదేవిధంగా జై భీమ్ ప్రజా సంరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









## శాంతి, భద్రతల దృష్ట్యా తిరుపతి తో పాటు జిల్లా వ్యాప్తంగా 150 సోలార్ కెమెరాలు

### – జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతిలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో మీడియా సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ మీడియా తో మాట్లాడారు.సోలార్ కెమెరాలు సౌర శక్తితో పనిచేస్తాయని, ఇవి పర్యావరణానికి అనుకూలంగా ఉండటంతో పాటు చాలా అడ్వాన్స్ ఫీచర్స్ కలిగి ఆడియో వీడియో ఉంటుందన్నారు. సోలార్ కెమెరాలు విద్యుత్ అంతరాయం ఉండదన్నారు.సౌర శక్తితో పని చేస్తాయని, విద్యుత్తు లేని ప్రాంతాల్లో కూడా ఈ కెమెరాలు ఏర్పాటు చేసుకునే సౌకర్యంగా ఉంటుంది.వైర్లెస్ కనెక్టివిటీతో ఉంటుందని, స్మార్ట్ ఫోనులో మనం ఎక్కడ ఉన్న పర్యవేక్షించవచ్చున్నారు.ఇది మొబైల్ సిమ్ కార్డు ఆధారంగా పనిచేస్తుందన్నారు.ప్రధానంగా తిరుమలలో శాంతిభద్రతల దృష్ట్యా 20 సోలార్ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నమన్నారు. అంతేకాకుండా తిరుపతి, చంద్రగిరి ఇతర ముఖ్య ప్రాంతాల్లో అత్యాధునిక టెక్నాలజీ కలిగిన సోలార్ సిసి కెమెరా అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. ఇప్పటికే జిల్లా లోని వివిధ ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ గుర్తించామన్నారు.సోలార్ కెమెరాలు అమర్చడం ద్వారా కొంతవరకు అకతాయలు, అల్లరి మూకలకు చెక్ పెట్టవచ్చున్నారు. గరుడ వారధి పై బ్లాక్ స్పాట్స్ గుర్తించి సోలార్ సిసి కెమెరాను ఏర్పాటు చేస్తాం. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు సోలార్ సిసి కెమెరాలు మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలలో పూర్తి స్థాయి లో సెక్యూరిటీ ఏర్పాటు చేశామని పోలీసు సిబ్బంది వెళ్లని ప్రదేశం కూడా డ్రోన్ కెమెరాతో వెళ్ళి గాలిస్తున్నామని ఇలా చేయడం ద్వారా మెన్ పవర్ సేవ్ అవుతుంది. డ్రోన్ కెమెరాలతో గడిచిన కాలంలో గంజాయి స్థావరాలతో పాటు నాటుసారాయి స్థావరాలపై దాడులు చేసి కొంత మందిని అరెస్ట్ కూడా చేశామన్నారు.హెూం స్టే కు సంబంధించిన లిస్ట్ మా వద్ద ఉంది. ప్రతి రోజూ హెూం స్టేలను మా సిబ్బంది చెక్ చేస్తున్నాం. హెూం స్టే లో ఎదైన వివాదాలు జరిగితే అలాంటి వాటి పై యాక్షన్ సిరియస్ గా ఉంటుంది.జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. రావిమనోహరచారి అదనపు ఎస్పీ, సాధిక్ అలీ సీఐ ఎస్పీ, వినోద్ కుమార్ సీఐ సైబర్ క్రైమ్స్, ఈశ్వర్ సీఐ కమాండ్ కంట్రోల్ రమణారెడ్డి ఆర్ఐ లు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదులు దిష్టిబొమ్మ దగ్ధం

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణంలో జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మొదట అంబేద్కర్ సర్కిల్ నుండి బ్యానర్ పట్టుకొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను ఊరేగించి స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సందర్భంగా మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం, జిల్లా యూత్ ప్రెసిడెంట్ సోమ రాజు, మహిళా నాయకులు చంద్రకళ, సరస్వతి మాట్లాడుతూ భారతదేశం శాంతి యుతానికి మారుపేరని అలాంటి దేశం నుండి పాకిస్తాన్ కు వచ్చిన యాత్రికులపై మానవత్వం లేని ఉగ్రవాదులు విచక్షణారహితంగా దాడి చేసి కాల్చి చంపడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. కాశ్మీర్ నుండి భారతదేశానికి వచ్చిన వ్యక్తులనకు ఏ విధంగా రక్షణ కల్పించి చూసుకుంటున్నామో భారత సంస్కృతిని చూసి నరరూప రాక్షసులు తెలుసుకోవలసింది ఎంతైనా ఉందన్నారు. ఉగ్రదాడి జరిగిన తర్వాత కాశ్మీర్ రక్షణ శాఖ మంత్రి మూడు దేశాలను ఉదాహరిస్తూ 30 ఏళ్లుగా ఉగ్రవాదన్ని పెంచి పోషిస్తున్నామని ప్రకటన ఇవ్వడం వారి చేతకానితనానికి నిదర్శనం అన్నారు. ఈనెల 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం వద్ద దాడి చేసిన ఉగ్రవాదులను నామరూపాలు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు.డివిజన్ కార్యదర్శి మణి, గుర్రం సుబ్రహ్మణ్యం, శాంతిని కోరుకునే దేశ వ్యక్తులపై దాడి చేసి చంపిన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు దీటైన సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సాంబశివ, ఆనంద్, శ్రీనివాసులు, ముని, శివ, మురళి, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకొండ మల్లీ శ్వర స్వామికి పాలాభిషేకం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు.సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వి.కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(అప్పట్లో ఉమ్మడి పాఠశాల)లో 1998-1999 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు మళ్లీ సుదీర్ఘ విరామ అనంతరం 27 సంవత్సరాల తర్వాత ఒకచోట కలిశారు. ఆదివారం స్థానిక దుర్గామాత కళ్యాణ మండపంలో అప్పటి విద్యార్థిని ,విద్యార్థులు కలిసి ఆనాటి మధురస్మృతులను స్మరించుకున్నారు.అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను నిర్వాహక కమిటీ ఇళ్లకు వెళ్లి స్వయంగా పూర్వ మిత్రుల కలయిక కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. విద్యార్థుల ఆహ్వానం మేరకు సుదూర ప్రాంతాల నుంచి ప్రియ శిష్యులను చూసేందుకు వచ్చి, శిష్యుల ఆతిథ్యాన్ని స్వీకరించారు. విద్యార్థుల చిన్ననాటి ముచ్చట్లు ,వెలకట్టలేని మధురానుభూతులు, ఆటపాటలు మొదలైన కార్యక్రమాలతో సమయాన్ని ఉత్సాహంగా గడిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనాటి విద్యార్థులలో క్రమశిక్షణ, సమయపాలన ,నైతిక విలువలు మెరుగ్గా ఉండేవని, ఏ విద్యార్థికైనా లక్ష్య సాధనకు సహనం,పట్టుదల అవసరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు, మాజీ మండల విద్యాశాఖ అధికారి బి ఆర్ముగం ,మ్యాథ్స్ ఉపాధ్యాయులు బి.ఎన్ కండ్రిగ ఎంఈవో మునిసుబ్రహ్మణ్యం ,తెలుగు ఉపాధ్యాయులు అప్పయ్య, సోషియల్ ఉపాధ్యాయులు జైజానకి ,హిందీ ఉపాధ్యాయులు సాహెబ్ పీరాంసాబ్ ,ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ రెడ్డి,తెలుగు పండిట్ ప్రసాద్ శర్మ ,మ్యాథ్స్ ఉపాధ్యాయులు శ్రీధర్ ,మాజీ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిదేవి ,జానకిరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసం పై నేడు వర్క్ షాప్

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కిశోరి వికాసం- గ్రామస్థాయి రిసోర్స్ టీం ఎంఎస్కేలు, అంగన్ వాడీలు, సీఆర్పీలు, స్వయం సహాయక సంఘాలు, వీవో నాయకులు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలకు నేడు ఉదయం 10 గంటలకు కిశోరి వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ పై మండల స్థాయి వర్క్ షాప్ ను స్థానిక పెద్దపంజాణి ఎంపీడీవో కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాలాజీ ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్లు తెలిపారు.మండల స్థాయి అధికారులందరూ ఈ వర్క్ షాప్ కు హాజరుకావాలని వారు కోరారు.

## బుధవారం గ్రీవెన్స్ డే

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణం లోని పోలీస్ స్టేషన్ నందు ప్రతి మంగళవారం రోజున మన పలమనేరు ఎస్డిపిఓ గ్రీవెన్స్ డే జరుగుతుంది కొన్ని అనివార్య కారణాలవల్ల మంగళ వారం జరగబోవు గ్రీవెన్స్ డే, బుధవారం రోజుకి మార్చుడమైనది పుంగనూరు అర్బన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



## శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐగా నాగార్జున రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీ కాళహస్తి పట్టణం 2 టౌన్ సిఐగా నాగార్జున రెడ్డి సోమవారం బాధితులు స్వీకరించారు. వారికి టూ టౌన్ పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

## రోడ్డు ప్రమాదంలో టీడీపీ నాయకుడు గురుమూర్తి దుర్మరణం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ద్వారకాపురం సమీపంలో ఓజిలి మండలం అత్తివరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎల్లు గురుమూర్తి (52) అనుమాన స్పద స్థితిలో మృతిచెందారు. గురుమూర్తి అదే గ్రామానికి చెందిన అనీల్‌రెడ్డితో కలిసి మోటార్ సైకిల్‌లో నాయుడుపేట వైపు నుంచి అత్తివరం గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యమైన ద్వారకాపురం సమీపంలోకి వచ్చే సరికి వెనుకనే వస్తున్న టాటా మ్యాజిక్ వాహనం వేగంగా వచ్చి మోటార్ సైకిల్‌ను ఢీకొనింది. బైక్‌తో పాటు అనీల్‌రెడ్డి రోడ్డుపక్కగా పడిపోయాడు. గురుమూర్తి వాహనం చక్రాలకింద ఇరుక్కుపోగా వాహనం నిలుపకుండా సుమారు కిలోమీటర్ మేరకు లాక్కువెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, అర్బన్ సీఐ బాబిలు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే గురుమూర్తి కుటుంబ సభ్యులు మాత్రం గ్రామానికి చెందిన కొంతమంది హత్యచేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఈనెల 30న పాలీసెట్ ప్రవేశ పరీక్షలు

**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడులో పాలిసెట్ ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 30వ తేదీన రెండు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్టు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి పేర్కొన్నారు.రాష్ట్ర సాంకేతిక విద్య సంస్థ నిర్వహిస్తున్న పాలీసెట్ ప్రవేశ పరీక్షలు ఉదయం 11 గంటల నుంచి ఒక గంట వరకు జరుగుతుందన్నారు.ప్రవేశ పరీక్షలు రాసే అభ్యర్థులందరూ హాల్ టికెట్తో పాటు బ్లూ లేదా బ్లాక్ పెన్ను, హెచ్బి పెన్సిల్,ఏరాజ్, స్టాఫ్ నరు తెచ్చుకోవాలన్నారు.కాగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో హాల్ టికెట్ నెంబర్ 4141001 నుంచి 4141150 వరకు 150 మంది అభ్యర్థులు, ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో 4151001 నుంచి 4151150 వరకు 150 మంది అభ్యర్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్షలు జరుగుతుందన్నారు.పరీక్షలు రాసేవారు ఉదయం 10 గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు.11 గంటల తర్వాత పరీక్ష కేంద్రానికి అనుమతించమన్నారు.

## పురపాలక సంఘం అధ్యక్ష, ఉప ఎన్నిక అప్రజా స్వామికం : ఎమ్మెల్సీ భరత్



**కుప్పం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం జరిగిన పురపాలక సంఘం అధ్యక్ష ఉప ఎన్నికల అప్రజాస్వామికమని ఎమ్మెల్సీ భరత్ ఆరోపించారు. 2021లో జరిగిన కుప్పం పురపాలక సంఘం ఎన్నికలలో 19 మంది వైసిపి అభ్యర్థులు గెలుపొందగా, టిడిపి కేవలం 6 స్థానాలకే మిగిలిపోవడం తెలిసిందేనన్నారు. అయితే రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టిన అనంతరం పురపాలక సంఘం అధ్యక్షులుగా కొనసాగిన డాక్టర్ సుధీర్ తన అధ్యక్ష పదవితో పాటు కౌన్సిలర్ పదవికి సైతం రాజీనామా చేయడం జరిగిందని, ఆనాటి నుండి కుప్పం పురపాలక సంఘం అధ్యక్ష పదవి ఖాళీగా అయిందన్నారు. ఈ క్రమంలో పురపాలక సంఘం అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవారం కుప్పం పట్టణంలో అధ్యక్ష ఉప ఎన్నిక నిర్వహించడం జరిగిందన్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఎన్నిక ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉందని, వైసిపి అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేసి టిడిపిలో చేర్చుకోవడం జరిగిందన్నారు. వైసీపీలో గెలిచి, పార్టీ అధిష్టానం జారీ చేసిన విప్ ను ధిక్కరించిన పదిమంది కౌన్సిలర్లను పార్టీ నుండి తొలగించాల్సిందిగా చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులకు సిపాస్ చేసినట్టు తెలిపారు. ఇందులో ఒకటవ వార్డు కౌన్సిలర్ జగదీష్, 3వ వార్డు కౌన్సిలర్ అరవింద్, 4వ వార్డు కౌన్సిలర్ రాజమ్మ, 8వ వార్డు కౌన్సిలర్ చంద్రమ్మ, 13వ వార్డు కౌన్సిలర్ హంస, 14 వ వార్డు కౌన్సిలర్ మునస్వామి, 15వ వార్డు కౌన్సిలర్ తిలగవతి, 17 వ వార్డు కౌన్సిలర్ దేవకి, 21వ వార్డు కౌన్సిలర్ లావణ్య, 24వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ అలీ రేట్లు ఉన్నట్టు తెలిపారు.

## కిశోర బాలికల ఆరోగ్య రక్షణపై అవగాహన



**పెనుమూరు, మేజర్ న్యూస్:** కిశోర బాలికలు, యువతుల సంరక్షణ, సాధికారత, బాల్య వివాహాల నిర్మూలన, హక్కుల పరిరక్షణ వంటి అంశాలపట్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించేందు కోసం కిశోర బాలికల వికాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలోకిశోర బాలికల ఆరోగ్య రక్షణ పై అవగాహన సమావేశం ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌమార దశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలని, హింసను ఎదుర్కోవడమే కాకుండా, లేకుండా చేయడానికి ఆడపిల్లలు తమ శక్తి సామర్థ్యాలను గుర్తించాలి అన్నారు. అనంతరం ఇంచార్జ్ అంగన్వాడి సూపర్వైజర్ నాగరత్న మాట్లాడుతూ కిశోర బాలిక మహిళగా రూపొందే కీలక దశ కౌమార దశ ఆమెను వర్తమానంలోనే కాదు భవిష్యత్తులోనూ సాధికరతా దిశలో నడిపించడానికి ఆమెకు అవగాహన అవసరం. మహిళలను చైతన్య పరచడం కూడా ఎంత అవసరమన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి2 భాస్కర్ నాయుడు, ఈవో పి ఆర్ డి మహేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ,అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఆరోగ్య కార్యకర్తలు డ్వాక్రా సంఘ మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన దళితుల తలరాత మారదా



**నగరి, మేజర్‌న్యూస్:** నత్తం కండ్రిగ దళితవాడలో నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలి, ప్రభుత్వాలు మారిన దళితుల తలరాత మారదా నత్తం కండ్రిగ దళితులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి అధికారులు స్పందించకపోతే సిపిఐ పార్టీ తరఫున ఇంటి స్థలాలను పంచుతాము. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి రామానాయుడు డిమాండ్ నగరి మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులోని నెత్తం కండ్రిగ దళితవాడలో నివాసం ఉంటున్న ఇళ్ళకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ నత్తం కండ్రిక లోని దళితవాడ నందు ఆ గ్రామ నాయకులు ఢిల్లీ బాబు చంద్ర, యేసయ్య అధ్యక్షతన గ్రామసభ జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పూరీఇల్లులు నిర్మించుకొని సుమారు 80 కుటుంబాల జీవిస్తున్నారు ఎన్నికల్లో ప్రతిసారి మాకు ఓట్లు వేయండి మీకు ఇంటి పట్టాలి ఇప్పిస్తామని చెప్పి 30 ఏళ్లు మోసం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తులు పేదలకు జవాబుదారీగా ఉంటూ వాళ్లు సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని ఆ విధంగా కాకుండా దళితులను ఒక ఓటు యంత్రంగా చూడడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఉంది ఇప్పటిక ఇప్పటికైనా ఐదు కారులు స్పందించి నివాసమున్న స్థలాలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని ఇంటి స్థలాలు లేని ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల కేటాయించాలని డిమాండ్ చేశారు దళితులు నివాసం ఉన్నచోట వాళ్ల సమస్యలను పరిష్కరించడంలో అధికారులకు ఎందుకు నిర్లక్ష్యము, వారు గొంతెమ్మ కోరికలు కోరలేదని వారు నివాసం ఉంటున్న స్థలాలకు పూరి గుడిసెలకు రెండు సెంట్లు పట్టాలు ఇవ్వాలని కోరడం కూడా తప్పేనా అని ప్రశ్నించిన నాయకులు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు పది సంవత్సరాలకు క్రితం ఇల్లులు నిర్మించుకొని నివసిస్తున్న వారికి ఆ స్థలంలోనే ఇంటి పట్టాలిస్తామని ప్రకటించినప్పటికీ అధికారులు ఆ విధంగా చర్యలు తీసుకోలేదు కావున వెంటనే అధికారులు నివాసం ఉంటున్న వారి ఇంటి పట్టాలి ఇచ్చి ఆరులైన వారి ఇంటి స్థలాల కేటాయించాలని సిపిఐగా కోరుతున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజక వర్గ కార్యదర్శి కోదండయ్యా సిపిఐ పార్టీ ఏఐవైఎఫ్ నాయకులు మహేంద్ర ఢిల్లీ బాబు సురేష్ జేమ్స్ జ్ఞానరాజ్ గ్రామ కమిటీ నాయకులు యేసయ్య బాబు సురేష్ రాజ వేలు జేమ్స్ కుప్పయ్య భారతి కాంచన ఐశ్వర్య లైలా కుండెమ్మ రాణి మేఘన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో.. "సమ్మర్ హంగామా"..



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నిత్యం పాఠాలతో విసిగి పోయిన పిల్లలు వేసవి సెలవుల్లో సెల్ ఫోన్ మాయాజాలంలో పడకుండా ఆటపాటలతో వారిని అలరించడం కోసం"సమ్మర్ హంగామా" పేరుతో ఆటవిడుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున తెలిపారు. సోమవారం ప్రారంభమైన "సమ్మర్ హంగామా" కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..మానసిక, శారీరక ఒత్తిడిని తట్టుకుని..చదువులంటే కష్టంగా కాకుండా ఇష్టంగా చదివేలా ఆటలు,పాటలు,డాన్సులు, నీతి కథలతో ఎంజాయ్ చేసేలా సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో ము ఖ్యంగా ఏప్రిల్ 28 నుంచి మే 7 వరకు డ్రాయింగ్,గణితంలో మెళుకువలు నేర్పడం,12 నుంచి 21 వరకు కథలు,పాటలు,గుండ్రటి చేతి రాత మెళుకువలు నేర్పడం జరుగుతుందన్నారు. అలాగే 22 నుంచి మే 31 వరకు చెస్,స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పడం,మే 1 నుండి 31 వరకు కర్ర సాము నేర్పడం,మే 12 నుంచి 6 నెలల పాటు క్లాసికల్ డాన్స్ నేర్పడం జరుగుతుందని అన్నారు.ప్రతిరోజు ఉదయం 8:30 నుంచి 12 గంటల వరకు,కర్ర సాము సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు, క్లాసికల్ డాన్స్ ఆరు నెలల శిక్షణ తరగతులను సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు వారంలో మూడు రోజులపాటు నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు..8985080370/9398000686 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఎంపీపీ లతా బాలాజీ సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఎన్ని మంది రోగులు వస్తున్నారు. వారికి ఎటువంటి వైద్య సేవలు అందిస్తున్నారు విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి సంతృప్తి ప్రయత్నం చేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనం త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి భాగ్యలక్ష్మి ఎంపీపీ తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఈవో నాగరత్నమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపిఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పిడిసిఎల్) కార్పొరేట్ కార్యాలయం ఎదుట చలివేంద్రాన్ని ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ..వేసవి తీవ్రత దృష్ట్యా పాదచారుల దాహార్తిని తీర్చేందుకు వీలుగా ఎపిఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. చలివేంద్రంలో ప్రతిరోజూ చల్లటి తాగునీటితోపాటు మజ్జిగ కూడా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డిఎస్ వర కుమార్, కె. ఆదిశేషయ్య,పిహెచ్ జానకీరామ్, జనరల్ మేనేజర్ వై.వెంకట రాజు, ఎన్.సురేంద్రనాథ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వేణుగోపాల్ రావు, భాస్కర్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు సురేందర్, శ్రీధర్,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షలు మే 15కు వాయిదా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షలను మే15వ తేదీకి వాయిదా వేసినట్లు ఎస్వియు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజమాణిక్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పాలిటెక్నిక్ ఎంట్రన్స్-2025 పరీక్షల కారణంగా డిగ్రీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఆయన వివరణ ఇచ్చారు.

## అంగన్వాడీ కేంద్రాల్లోనే పిల్లల భవిష్యత్తు-సిడిపిఓ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి పద్మ సునంద తెలిపారు. సోమవారం వెదురుకుప్పం మండలంలోని వెదురుకుప్పం అంగన్వాడీ కేంద్రంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వార్షికోత్సవ దినం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు వార్షిక దినోత్సవం జరిపించడం అభినందనీయమన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల యొక్క శారీరక, మానసిక, సాంస్కృతిక, భావద్వేగ అభివృద్ధి పూర్తిస్థాయిలో జరుగుతుందన్నారు. పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు బంగారు బాటను వేయడానికి పునాదిగా ఉన్నట్లు ఆమె తెలిపారు. అనంతరం పిల్లలకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి, అంగన్వాడి కార్యకర్తలు జయసుధ, విజయ్ కుమారి, నీరజ, చిరంజీవులు, అరుణ కుమారి, పిల్లల తల్లిదండ్రులు, ఐసిడిఎస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు



**- అయిబ్ ఖాన్‌కు నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్.పి.అయుబ్ ఖాన్‌కు జాతీయ స్థాయి నేషనల్ ఎక్సలెన్స్ అవార్డుతో పాటు అత్యున్నత పురస్కారం లభించింది. సోమవారం న్యూఢిల్లీలోని మహారాష్ట్ర సదన్ లో జరిగిన 11వ ఢిల్లీ రత్న అవార్డు వార్షికోత్సవంలో నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు ను 37 వ చీఫ్ జస్టిస్ కెజీ బాలకృష్ణన్ సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ అగర్వాల్ చేతుల మీదగా ఆయన ఈ అత్యున్నత అవార్డు పురస్కారాన్ని అందుకున్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కేవలం ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే కాకుండా గత రెండు సంవత్సరాల నుండి హర్యానా ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, నోయిడాలో మురికివాడల్లో నివసిస్తున్న పేద ప్రజలకు మెడికల్ క్యాంపులు నిర్వహించి కార్యకర్తల ద్వారా పలు సేవలను విస్తరింప చేశారు. ఈ సేవలను గుర్తించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ భారత్ మన్చ్ ట్రస్ట్ ఇండియన్ గెలాక్సీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అయుక్ ఖాన్ కు అందజేశారు. సదస్సుకు విచ్చేసిన పలువురు ప్రముఖులు ఎంఎ ఖాన్ కలెక్టర్ ప్రశాంత్ ద్వివేది డాక్టర్ మనీషా గవాయ్ ఐపిఎస్ న్యూఢిల్లీ 9వ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మన్చ్ ట్రాస్ చైర్మన్ డాక్టర్ ఎంఎ ఖాన్ అయూబ్ ఖాన్ జాతీయస్థాయిలో అందిస్తున్న సేవలను కొనియాడుతూ ప్రశంసించారు.

## రేషన్ బియ్యం సక్రమంగా అందించాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న రేషన్ బియ్యం సక్రమంగా అందించడం లేదని ముస్లిం మైనార్టీ మహిళలు సోమవారం తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ బియ్యం సక్రంగా పంపిణీ చేయడం లేదని, మూడు నెలలు అయింది బియ్యం సరఫరా చేసి వెంటనే స్పందించి తహశీల్దార్ రేషన్ డీలర్లు ప్రజా రవాణా సంస్థ ద్వారా సరఫరా చేస్తున్న వారిని సమీక్ష నిర్వహించి ప్రతి ఒక్కరికి బియ్యం సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రతి సోమవారం వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## కుప్పం మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన సెల్వరాజ్

**- శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ చైర్మన్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో చైర్మన్‌గా ఎన్నికైన సెల్వరాజ్ కు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.సోమవారం ఢిల్లీ నుంచి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం పనిచేసే వారికి తెలుగు దేశం పార్టీ సముచిత స్థానం కల్పించి, గౌరవిస్తుంది అనడానికి ఇదో నిదర్శనం అన్నారాయన బీసీ వర్గానికి చెందిన సెల్వరాజ్.. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో కుప్పం పట్టణ అభివృద్ధికి కృషి చేసి.. ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా.. ప్రజలకు సేవలందించి, మున్సిపల్ చైర్మన్ పదవికి వన్నె తీసుకురావాలన్నారు.

## ఆర్టీసీ కార్మికులు రిలే నిరాహార దీక్షలు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** ఆర్టీసి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోషియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సూళ్లూరుపేట డిపో అధ్యక్షులు దక్కిలి పోలయ్య ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార చేపట్టారు. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిధులుగా జిల్లా ఉపాధ్యక్షులు జె. గుణశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 భద్రత సరుక్యులర్ ను అమలు చేయాలని అన్నారు. అంతే కాకుండ ఉద్యాగులకు డబుల్ డూటీకి సంబంధించి అందజేయాలని అ న్నారు.అదే విదంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ ద్వార వేతనాలు పెంచాలని, ఉద్యోగుల పై విధించే అక్రమ సస్పన్స్, రిమూవల్స్ ఆపాలని అదే విధంగా ‘ పారదర్శి కమైన బదిలీలు పాలసిని అమలు చేయాలి, మహిళా ఉద్యోగులకు తమ పిల్ల ల సంరక్షణ సెలవులు ఇవ్వాలన్నారు. ఉద్యోగస్తుల పెండింగ్ సమస్యల ను పరిస్కరించాలని, ఉద్యోగస్తుల అనారోగ్య సెలవులకు పూర్తి జీతం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, శశిధర్, షాజా న, ఆనందం, ముని బాబు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులను చేర్పించండి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని రాయల్ చెరువు గ్రామంలో ఉన్న ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించాలంటూ రాయలచెరువు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతిరెడ్డి పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులతో కలిసి మండలంలోని రాయలచెరువు, ఒడ్డుకాలువ, చిట్టత్తూరు గ్రామాలలో తిరిగి విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించాలని కరపత్రాలు పంచుతూ విద్యార్థులు తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రాయలచెరువు సర్పంచ్ మురగయ్య, ఉపాధ్యాయులు మైథిలి, లోకేశ్వరి, కృష్ణవేణి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 3న ఘనంగా ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మే మూడవ తేదీన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక ఎంఆర్‌ఓ కార్యాలయం సమీపంలోని యూత్ హాస్టల్ నందు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఐఎన్టియుసి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, ఐఎన్టియుసి ఏపీ,తెలంగాణ రాష్ట్రాల ఉపాధ్యక్షుడు లేబూరు రత్నకుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్.మురళీధర్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా స్థానిక ఈఎస్ఐ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.శ్యాంబాబు,తిరుపతి అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎస్.చిన్నలాలప్ప, అమరావతి సర్కిల్ ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెవిఎస్ ఎన్.మూర్తి, ఐఎన్టియుసి ఉమ్మడి చిత్తూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎస్.నౌహిర,ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-327(విజయవాడ) స్టేట్ సెక్రటరీ జనరల్ ఎంవి.రాఘవరెడ్డి, పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపురం రామ్మూర్తి,రిటైర్డ్ పోస్టల్ డిపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.షఫీయుల్ల హాజరవుతారని వారు వివరించారు. ప్రతి ఏడాది మే 3వ తేదీన ఒక పండుగ వాతావరణంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాలోని ప్రతి కార్మికుడు హాజరయ్యి ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో పాలుపంచుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 10 వతరగతి పరీక్ష ఫలితాలలో శ్రీకాళహస్తిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలు అందించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం పిఆర్ గెస్ట్ హౌస్‌లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీరు రాబోయే తరగతులలో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు శ్రీకాళహస్తికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులో మట్టి తీశారని ఇద్దరిపై దాడి

**పుంగనూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాయల్ చెరువులో మట్టి తీశారని దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది బాధితులు విజయకుమార్ రాజేంద్రకథనం మేరకు ఆదివారం రాయల్ చెరువులో పంట పొలాలకు మట్టి తీస్తుండగా కమతం పల్లెకు చెందిన హేమచంద్ర శ్రీనివాసులు గిరి అనుచరులు దాడి చేసి గాయపరిచారని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు సోమవారం మీడియాకు తెలిపారు ఈ విషయంపై పోలీసులు దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## ఏర్పేడు మండలం సిఐగా శ్రీకాంత్ రెడ్డి



**ఏర్పేడు మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బి శ్రీకాంత్ రెడ్డి సోమవారం బాధితులు స్వీకరించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎం సి వి కళాశాల సమీపంలో కాపురం ఉంటున్న విశ్వనాథ్ నాయక్ శుక్రవారం రాత్రి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు పెట్టుకున్నాడువిశ్వనాథ్ పరిస్థితి విషమంగా మారడంతో తిరుపతి ఆసుపత్రి తరలించారు. విశ్వనాథ నాయక్ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు ఘటనపై పోలీసులకేసు నమోదు చేశారుపూర్తి వివరాలు దర్యాప్తులో తెలియాల్సివుంది.

# విద్యార్థులలో ఏకాగ్రత అవసరం

**రామకృష్ణ మిషన్ సమ్మర్ క్యాంప్ సంస్కార శిబిరం 2025 ప్రారంభోత్సవంలో డీఎస్పీ బాలిరెడ్డి**




**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రామకృష్ణ మిషన్ ఆశ్రమం నిర్వహించిన సంస్కార శిబిరం 2025 సమ్మర్ క్యాంపు సోమవారం వివేకానంద సభంగనలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ డిఎస్పీ జి. బాలిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఏకాగ్రత అవసరం అని, దానికి యోగా చేయాల్సి ఉంటుందన్నారు. వేసవి సెలవుల్లో శిక్షణ కార్యక్రమాల వల్ల వ్యక్తిత్వ వికాసం పొంద వచ్చునని తెలిపారు. వీటి ద్వారా కొన్ని సమస్యలను తమకు తాముగా పరిష్కరించుకునే విజ్ఞానం పెంచుకోవచ్చునన్నారు. ఏది జరిగినా మన మంచికే అనే స్వభావాన్ని కలిగి ఉండాలని చెబుతూ నీతి కథలను ఉదహరించారు. భారతీయ విద్యాభవన్ శ్రీవేంకటేశ్వర విద్యాలయం డైరెక్టర్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ఈ శిబిరాలకు హాజరైన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్లారని అన్నారు. విద్యార్థులకు ఉత్తమ విలువలు అందించాలని రామకృష్ణ మిషన్ ప్రయత్నిస్తోందని కొనియాడారు. రామకృష్ణ మిషన్ పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి సుకృతానంద జి మహరాజ్ మాట్లాడుతూ మిషన్ ను 1897 మే 1న ప్రారంభించారని తెలిపారు. 2015 నుంచి వేసవి శిబిరాలు నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత దేశం గురు స్థానంలో ఉండాలని స్వామి వివేకానంద చెప్పినట్టు గుర్తు చేశారు. వేదాలలో మన సంస్కృతి గురించి ఉందని అన్నారు. ఏకాగ్రత ద్వారా లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ స్వామీజీలు, వేసవి శిబిరంలో పాల్గొనే విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# డీసీసీబీ చైర్మన్‌గా అమాస రాజశేఖర్ రెడ్డి

**అమాస రాజశేఖర్ రెడ్డిని ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా డిసిసిబి బ్యాంక్ చైర్మన్‌గా వడమాలపేట మండలానికి చెందిన అమాస రాజశేఖర్ రెడ్డిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖరారు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పది జిల్లాల డిసిసిబి బ్యాంకులకు చైర్మన్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో చిత్తూరు జిల్లాకు అమాస రాజశేఖర్‌రెడ్డిని నియమించారు. అమాస రాజశేఖర్ రెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వీర విధేయుడుగా ఉండేవారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2005 నుండి 2009 వరకు ఇదే చిత్తూరు జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్‌గా అమాస రాజశేఖర్ పనిచేశారు. ఆ తర్వాత కూడా 2009లో మరో పర్యాయం చైర్మన్‌గా వ్యవహరించారు. ఆ నేపథ్యంలో రెండో పర్యాయం ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత స్వర్గస్తులు కావడంతో కొన్ని సంవత్సరాలు డిసిసి బ్యాంకుకు కొత్తవారిని ఎవరిని నియమించకపోవడంతో అమాస రాజశేఖర్‌రెడ్డి చైర్మన్‌గా కొనసాగారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం చోటు చేసుకున్న కొన్ని పరిణామాలతో అమాస రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో ఇమడ లేకపోయారు. ఈ నేపథ్యంలో 2014లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కావడంతో అమాస రాజశేఖర్ రెడ్డి తండ్రితో చంద్రబాబు నాయుడుకు ఉన్న పరిచయంతో తెలుగు దేశంపార్టీలో చేరారు. అప్పటినుండి చంద్రబాబు నాయుడుకి సైతం విధేయుడుగా ఉంటూ పార్టీలో క్రియాశీలంగా పనిచేశారు. దీంతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 2014 డిసిసిబి చైర్మన్‌ల నియామకంలో మరోసారి అమాస రాజశేఖర్ రెడ్డిని అదే డీసీసీ బ్యాంకుకు చైర్మన్గా నియమించడం జరిగింది. సుమారు 15 సంవత్సరాల పాటు అమాస రాజశేఖర్ రెడ్డి చిత్తూరు జిల్లా డిసిసిబి బ్యాంకు అధ్యక్షునిగా పనిచేశారు. ఆయన చైర్మన్‌గా ఉన్న సమయంలో బ్యాంకులను బలోపేతం చేయడంలో కీలక భూమిక పోషించారు. రైతులకు విరిగా రుణాలు అందించి మంచి పేరుగాంచారు. అంతేకాకుండా బ్యాంకును లాభాల బాటలో నడిపించి రాష్ట్రస్థాయిలో ప్రశంసలు సైతం పొందిన చైర్మన్గా నిలబడ్డారు అలాంటి రాజశేఖర్ రెడ్డికి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుహ్య రీతిలో ఎవరు ఊహించని విధంగా సోమవారం ప్రకటించిన పది జిల్లాల డిసిసి బ్యాంకుల చైర్మన్లలో చిత్తూరు జిల్లాకు అమాస రాజశేఖర్ రెడ్డి నియమించడం ఓ సంచలనంగా మారింది. పార్టీలో ఉంటూ పార్టీ విజయానికి ఆయన చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతోంది. డీసీసీబీ చైర్మన్‌గా నియమితులైన అమాస రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనపై నమ్మకం ఉంచి మరో పర్యాయం డిసిసిబి చైర్మన్‌గా తనను నియమించడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆయన ఆశయాన్ని మమ్ము చేయకుండా బ్యాంకు బలోపేతానికి కృషిచేసి లాభాల బాటలో బ్యాంకును నడిపిస్తానని, జిల్లాలోని శాసనసభ్యులను, పార్లమెంట్ సభ్యుల, ఎమ్మెల్సీ, పార్టీ ప్రతినిధుల సహకారంతో డిసిసిబి అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలో సహకారం తీసుకుంటానన్నారు.

# కుప్పం మున్సిపల్ చైర్మన్ పీఠం టీడీపీ కైవసం

(మొదటిపేజీ తరువాయి)

నేపథ్యంలో, వైసీపీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు టీడీపీకి మద్దతు పలకడం ఈ విజయానికి కారణమైంది.కుప్పం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కుప్పంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే, ఓటింగ్ ప్రక్రియకు ముందు వైసీపీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు టీడీపీ శిబిరానికి చేరుకోవడం రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. దీంతో టీడీపీ బలం ఒక్కసారిగా పెరిగింది. మొత్తం 14 మంది టీడీపీ కౌన్సిలర్ల మద్దతుకు, ఎమ్మెల్సీ ఓటు కూడా తోడవడంతో టీడీపీ బలపరిచిన అభ్యర్థికి అనుకూలంగా 15 ఓట్లు నమోదయ్యాయి. వైసీపీ నుంచి కేవలం 8 మంది కౌన్సిలర్లు మాత్రమే ఎన్నికకు హాజరయ్యారు. ఈ పరిణామాల మధ్య, 5వ వార్డు కౌన్సిలర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న వన్నియకుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన సెల్వరాజును కుప్పం మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నుకున్నట్లు అధికారులు ప్రకటించారు. టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంతో, ఎంపీడీవో కార్యాలయం వెలుపల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో మున్సిపాలిటీని దక్కించుకోవడం కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ ఫలితం స్థానిక వైసీపీ నాయకత్వానికి ఊహించని షాక్‌గా పరిణమించింది.

**కంచెర్ల శ్రీకాంత్ ఉప ఎన్నికలో కీలక పాత్ర...** కుప్పంలో టీడీపీ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. చైర్మన్ ఉప ఎన్నిక నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు.





టీడీపీ కౌన్సిలర్ సెల్వరాజ్ చైర్మన్‌గా ఎన్నిక అయిన తరువాత పట్టణంలో ర్యాలీతో పాటు విజయోత్సవ సంబరాలు మిన్నంటాయి.

**బాబు మద్దతు వన్నెకులానికే...** కుప్పం నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న వన్నెకుల సామాజిక వర్గం నుంచి ఐదో వార్డు నుంచి కౌన్సిలర్ సెల్వరాజ్ ను చైర్మన్ గా ఎన్నికయ్యారు. సీఎం చంద్రబాబుతో పాటు పార్టీ సీనియర్లు కూడా సెల్వరాజ్ పక్కనే మొగ్గు చూపారు. దీంతో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన చైర్మన్ ఉప ఎన్నికలో టీడీపీ నుంచి బరిలో నిలిచిన సెల్వరాజ్‌కు 15 మంది కౌన్సిలర్లు ఓటు వేశారు. వైసీపీ అభ్యర్థికి తొమ్మిది ఓట్లు మాత్రమే దక్కాయి. అంటే ఈ లెక్కన టీడీపీకి స్వతహాగా ఉన్న ఆరుగురు కౌన్సిలర్లకు తొమ్మిది మంది వైసీపీ కౌన్సిలర్లు మద్దతు పలికారు. దీంతో ఇన్నాళ్లుగా వైసీపీ ఎమ్మెల్సీ భరత్ నిర్వహించిన క్యాంపు రాజకీయాలు కూడా ఫలించలేదు.

**ఉత్కంఠ వాతావరణంలో మీట్...** కుప్పం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఉప ఎన్నికను సోమవారం ఉదయం స్థానిక ఆర్డీవో శ్రీనివాసులు రాజురాజు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వి. శ్రీనివాస రావు ఏర్పాట్లు చేశారు. కుప్పం మున్సిపాలిటీలో 25 వార్డులకు గత వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన ఎన్నికల్లో వైపీసీ నుంచి 19 కౌన్సిలర్లు ఎన్నిక కాగా, టీడీపీ నుంచి ఆరుగురు విజయం సాధించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నుంచి చైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ సుధీర్ తన, పదవులకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఆయనతో పాటు నలుగురు కౌన్సిలర్లు కూడా టీడీపీలో చేరిన విషయం తెలిసిందే.కుప్పం మున్సిపల్ చైర్మన్ ఉప ఎన్నిక నేపథ్యంలో వైసీపీ తన కౌన్సిలర్లను కాపాడుకోవడానికి ఎమ్మెల్సీ భరత్ సారధ్యంలో బెంగళూరులో క్యాంప్ నిర్వహించారు. వారందరినీ ప్రత్యేక బస్సులో బెంగళూరు నుంచి కుప్పం పట్టణానికి సోమవారం ఉదయం సమావేశం జరిగే సమయానికి తీసుకుని వచ్చారు.ఖాళీగా ఉన్న పదవులు భర్తీ చేయడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి కుప్పంలో కూడా అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి.వైసీపీ నుంచి గెలిచిన వారిలో మొదట నలుగురు టీడీపీలో చేరారు.దీంతో కుప్పం మున్సిపల్ చైర్మన్ పీఠం టీడీపీ కైవసం చేసుకొంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్, మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, యువ నాయకులు ప్రతాప్, కౌన్సిలర్లు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, సోమశేఖర్, సురేష్ కుమార్, కస్తూరి వేలు, కుప్పం నియోజకవర్గ నాలుగు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు కూటమి నేతలు పాల్గొన్నారు.



జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## యువ నాయకుడు సుధాకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**చిట్టమూరు మేజర్ న్యూస్:** చిట్టమూరులోని కొత్తగుంటకు చెందిన యువ నాయకుడు పల్లం వెంకటేశ్వర్లు (సుధ) సోమవారం పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పేదలకు అండగా,ఆధ్యాత్మిక భావనతో ఆలయాల పర్యవేక్షణ, అభివృద్ధితో పాటు,అందరికీ అందుబాటులో ఉంటూ,ఉన్నంతలో సాయం చేస్తూ,చిన్న వయస్సులోనే అందరివాడుగా పేరు తెచ్చుకున్న మంచి మనసున్న సుధా నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలన్నారు.చేపట్టిన ప్రతి పనిలో సక్సెస్ సాధించి,ఇంతింతై వటుడింతై అన్న చందాగా జీవితంలో ఎదగాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చిరకాలం ఆరోగ్యంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు. స్థానికులు,మిత్రులు,పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామంలో పూల మొక్కలు నాటిన ఎంపీడీఓ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్.కె.వి.బి పేట గ్రామం లో గ్రామ యువత సహకారంతో ప్రతి ఇంటికి పూల మొక్కలు నాటుకోవడానికి కుండీలు, మొక్కలని యువత అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్వేటినగరం ఎంపీడీవో చంద్రమౌళి పాల్గొని మొక్కలు నాటటం జరిగింది ఈ సందర్భం గ్రామ యువతను అయన అభినందించారు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు యువత చెయ్యాలని ప్రభుత్వ సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామని తెలిపారు.

## విద్యుత్ బకాయిలపై సిబ్బందితో సమీక్ష

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** విద్యుత్ బకాయిలపై కార్వేటినగరం సబ్ డివిజన్ కార్యాలయంలో డి ఈ ఈ సురేష్ కుమార్, సమీక్ష సమావేశాన్ని ఆయన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సాధించి 100% రెవెన్యూ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్తు సమస్యలపై పెండింగ్ ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల దినం వచ్చే అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ చంద్రబాబు, ఏఈ రామ్మూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మణ్ణి భక్తులకు క్యూ లైన్‌లో మజ్జిగ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో కాళంగి నదిఒడ్డు న వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లో వేసవి కాలం కావడంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూ లైన్లలో దర్శనం కోసం వేచి ఉండే భక్తులకు ఇక పై మజ్జిగ అందించాలని నిర్ణయించారు, ఇందులో భాగంగా సోమవారం క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఆలయ సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మి చేతులమీదుగా మజ్జిగ అందించారు, ఇక పై రద్దీ సమయాలలో క్యూ లైన్లలో ఉండే భక్తులకు మజ్జిగ అందించనున్నారు, భక్తులకు మజ్జిగ అందించడం లో మాజీ ఆలయ ట్రస్ట్ సభ్యురాలు మన్నెముద్దు పద్మజ సహకారాన్ని అందించారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు ఆహ్వానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఐఎస్ఓ గుర్తింపు పొందిన మొదటి సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు మే 10, 11 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే "ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు – శ్రీ శ్రీ కళా వేదిక సాహితీ పట్టాభిషేకం మహోత్సవములు" కార్యక్రమానికి కార్వేటినగరం మండలానికి చెందిన ఉపాధ్యాయుడు, తెలుగు కీర్తి పురస్కార గ్రహీత కరణం గిరిబాబు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమిస్తూ, ప్రముఖ పాత్ర పోషించాలని కోరుతూ ఆహ్వాన పత్రాన్ని ఆ సంస్థ అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారు అందజేశారు. ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమానికి తనను ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమిస్తూ ఆహ్వానించినందుకు శ్రీ శ్రీ కళా వేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరణం గిరిబాబు గారు జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం మరియు నిర్వహకులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# వేసవిలో విజ్ఞాన తరగతులు ప్రారంభం

**పూతలపట్టు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోనుగుంట్ల కోటేశ్వరరావు సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ కృష్ణమోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చిత్తూరు కార్యదర్శి ఆదేశాల మేరకు వేసవిలో విజ్ఞాన తరగతులు సోమవారం నుంచి జూన్ 6వ తేదీ వరకు జరుగు ఓరియంటేషన్ ప్రోగ్రాం జిల్లా గ్రంథాలయ సంస్థ చిత్తూరు శాఖా గ్రంథాలయం పూతల పట్టునందు ఈరోజు పూతలపట్టు ఎంఈఓ సి వాసుదేవన్, జడ్పీ హైస్కూల్ పూతలపట్టు ప్రధానోపాధ్యాయులు మనోహర్ ఉదయం సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వేసవి సెలవుల్లో గ్రంథాలయం చాలా ఉపయోగపడుతుందని భవిష్యత్తులో మీరు మంచి విజ్ఞానవంతులుగా తయారవుతారని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు మనోహర్ మాట్లాడుతూ ఈ వేసవి సెలవుల్లో గ్రంథాలయ అధికారి రవీంద్రబాబు ఒక దీక్షతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మంచి విషయాలను నేర్పిస్తారు గత కొన్ని సంవత్సరాలు గా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు విద్యార్థులకు విద్యార్థులు, ప్రజలు విజ్ఞావంతులుగా ఉంటున్నారు %ఖఅఱ% రవీంద్రబాబును ప్రశంసించారు రాష్ట్రమంతా కూడా ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు బాగా ఎక్కువ మంది పాల్గొని ఈ కార్యక్రమంలో చాలా విషయాలన్నీ తెలుసుకోవాల్సిందిగా కోరారు. జిల్లా ఏపీటీఎఫ్ గౌరవ అధ్యక్షులు చెంగల్ రాయల మందడి మాట్లాడుతూ ఈ వేసవి సెలవుల్లో లో చాలా చక్కగా ఈ కార్యక్రమం పూతలపట్టు లో





జరుగుతుందని విని వచ్చాను వ్యాస రచన పోటీలు నిర్వహిస్తాము అందులో ఎవరైతే బాగా ప్రతిభ ఉన్నటువంటి వాళ్ళు కి ప్రధమ బహుమతి వచ్చినటువంటి వాళ్లకు ?1000 ద్వితీయ బహుమతి వచ్చిన వాళ్ళకి 750 రూపాయలు తృతియబహుమతి వచ్చినటువంటి వాళ్ళు కి 500 రూపాయలు బహుమానంగా ఆరు ఆరు రెండువేల 25వ తేదీన ఇస్తానని ప్రకటించారు అదేవిధంగా తెలుగు ఉపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఈ వేసవి సెలవుల్లో తెలుగు అక్షరాలు, చాలా కథలు, ఇంగ్లీష్ గ్రామర్ యోగా గాని ఇలాంటి చక్కటి కార్యక్రమాలు ఉంటాయి కాబట్టి అందరు రావాలని కోరారు. పద్యాలు కూడా నేనే వచ్చి నేర్పుతాను అందరికీ అని చెప్పారు. మ్యాస్ ఉపాధ్యాయులు శ్రీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రంథాలయాల్లో ఉన్నటువంటి పుస్తకాలు చదవడం వల్ల ప్రతి వ్యక్తి విజ్ఞానవంతులుగా తయారవుతారని కొనియాడారు, గ్రంథాలయ అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా పాల్గొని ఈ కార్యక్రమంలో అన్ని 18 అంశాల పైన నేర్పించడం జరుగుతుందని అందరూ కూడా మంచి విజ్ఞానవంతులుగా తయారవుతారని హ్యాండ్ రైటింగ్ అక్షరాలు ఎలా రాయాలి నేర్పించడం యోగ స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్ తెలుగు గ్రామర్ పుస్తకాలు చదవడం పాటలు నేర్పడం డ్యాన్సులు నేర్పడం కోలాటాలు నేర్పడం కరెంట్ అఫైర్స్ నేర్పించడం చేయించడం జరుగుతుందని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు చివరగా ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా పిల్లలకు బిస్కెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రంథాలయం అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు వెంటనే పదోన్నతులు కల్పించాలి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ ఉద్యోగులకు గత నాలుగు సంవత్సరాలుగా ఆగిన పదోన్నతులను వెంటనే కల్పించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రీజనల్ అధ్యక్షులు పెరుమాళ్ డిమాండ్ చేశారు. వివిధ సమస్యల సాధన కోసం ఎన్ఎంయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం సత్యవేడు డిపో ప్రాంగణంలో పలువురు ఎంఎంయు ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేశారు.ఈ సందర్భంగా రీజనల్ అధ్యక్షులు ఎస్ జె.పెరుమాళ్ మాట్లాడుతూ ఉద్యోగుల ఉద్యోగ భద్రత కోసం 1/2019 సర్క్యులర్ అమలు చేయాలన్నారు.మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలన్నారు.ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. అనారోగ్యానికి గురైన ఉద్యోగులకు ఓడీలను కేటాయించాలన్నారు. గ్యారేజ్ ఉద్యోగుల అపరస్కృత సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ పరంగా వేతనాలు చెల్లించాలన్నారు.సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యోగుల పోరాటం కొనసాగుతుందన్నారు.అంతకుమునుపు ఎన్ఎంయు రీజనల్



అధ్యక్షులు ఎస్ జె పెరుమాళ్ ఆధ్వర్యంలో డిపో అధ్యక్షులు పార్థసారథిరెడ్డి, వాసుదేవయ్య, గోపాల్, పోలయ్య, విజయన్, గజేంద్రన్, బాలాజీ తదితరులకు ఉద్యోగులు పూలమాలలు వేయడంతో రిలే నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఉదయం 9 గంటల నుంచి రిలే నిరాహార దీక్ష కొనసాగింది. ఈకార్యక్రమంలో గ్యారేజీ అధ్యక్షులు కుప్పయ్య, సుధాకర్, కుమార్, గోపన్న, ఆనందయ్య, ప్రకాష్,వర్మ, కరీముల్లా, వాసులు, వినోద్ కుమార్, వేణు,పాపయ్య తదితరులు సంఘీభావంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మే 8 నుండి 16వ తేదీ వరకు బూరగమంద శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్** :చిత్తూరు జిల్లా సదుం మండలం బూరగమంద గ్రామంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు మే 8 నుండి 16వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. మే 7న సాయంత్రం అంకురార్పణం నిర్వహిస్తారు.బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు తిరుచ్చి ఉత్సవం, రాత్రి 8 గంటలకు వాహనసేవలు జరుగనున్నాయి. మే 17వ తేదీన సాయంత్రం 5 గంటలకు పుష్పయాగం నిర్వహిస్తారు. 08-05-2025 – సాయంత్రం – ధ్వజారోహణం
09-05-2025 – సాయంత్రం – శేష వాహనం, 10-05-2025 – సాయంత్రం – హంస వాహనం 11-05-2025 – సాయంత్రం – హనుమంత వాహనం 12-05-2025 – సాయంత్రం – కల్యాణోత్సవం, గరుడ వాహనం 13-05-2025 – సాయంత్రం – పుష్ప పల్లకి, 14-05-2025 – సాయంత్రం – సింహ వాహనం, 15-05-2025 – సాయంత్రం – అశ్వవాహనం, 16-05-2025 – ఉదయం – చక్రస్నానం, సాయంత్రం – గజ వాహనం, ధ్వజావరోహణం, ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత కార్యక్రమం, హరికథాగానం, కోలాటాలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## ఊరేగిన ద్రౌపది దేవి అమ్మవారు

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలోని చవట గుంట మహాభారతం ఉత్సవాల్లో భాగంగా సోమవారం ద్రౌపది దేవి అమ్మవారిని ఊరేగించారు. మహాభారతం యజ్ఞంలో భాగంగా ద్రౌపది దేవి అమ్మవారి కళ్యాణం జరగనున్న నేపథ్యంలో పేట నీరజ రాధాకృష్ణారెడ్డి లు ఉభయదారులుగా వ్యవహరించి అమ్మవారిని ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని తిలకించి ముగ్ధులయ్యారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు

